అమరావతిలో రెండో రోజు మంగళవారం జరిగిన కలెక్టర్ల సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ నాగరాణి, జిల్లా ఎస్‌పి నయీం అస్మీ

పాలకోడేరు మండలం శృంగవృక్షం వద్ద నీట మునిగిన జాతీయ రహదారి

పాలకొల్లు మండలం భగ్గేశ్వరం వద్ద జాతీయ రహదారిపై నిలిచిన వర్షపు నీరు

కుండపోత..

జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షం

నీట మునిగిన రహదారులు, వరి పొలాలు

స్తంభించిన జనజీవనం

ఉధృతంగా ప్రవహిస్తున్న యనమదుర్రు డ్రెయిన్

ప్రజాశక్తి - భీమవరం

అల్పపీడన ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా మంగళవారం భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో జనజీవనం స్తంభించిపోయింది. రహదారులు, లోతట్టు ప్రాంతాలు ముఖ్యంగా వరి పొలాలు నీట మునిగాయి. కాలువలు, డ్రెయిన్లు పొంగిపొర్లాయి. ఈదురుగాలులకు చెట్లు నేలకొరిగాయి. విద్యుత్ సరఫరాకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. భారీ వర్షంతో మధ్యతరగతి సామాన్య ప్రజానీకం, వృత్తిదారులు, వ్యాపారులు ఇళ్లకే పరిమితమయ్యారు. ఒకపక్క ఎర్ర కాలువ ఉధృతంగా ప్రవహిస్తోంది. మరోపక్క ఎగువ ప్రాంతం నుంచి వరద నీరు వేగంగా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో ఇటు వశిష్ట గోదావరి.. అటు యనమదుర్రు డ్రెయిన్ ఉగ్రరూపం దాల్చాయి. యనమదుర్రు ఉధృతికి భీమవరంలోని 21, 26, 28, 38, 38వ వార్డుల్లో వరదనీరు చేరింది. 216 జాతీయ రహదారిపై మోకాల్లోతు వర్షపు నీరు చేరింది. శృంగవృక్షం, విస్సాకోడేరు, గొరగనమూడి, పెన్నాడ అగ్రహారం ప్రధాన రహదారి నీట మునిగింది. ముఖ్యంగా భీమవరం పట్టణం జలమయమైంది. పాత, కొత్త బస్టాండ్లు, బుధవారం మార్కెట్, అన్నపూర్ణ థియేటర్ రోడ్డు, బొంబాయి స్వీట్ సెంటర్, జువ్వలపాలెం రోడ్డు, గునుపూడి, వీరమ్మ పార్క్ సెంటర్ , మెంటేవారితోట ప్రాంతాలు చెరువులను తలపించాయి. పట్టణంలోని నాలుగు అండర్ టెన్నెల్‌లో వర్షపు నీరు భారీగా చేరింది. ప్రస్తుతం వరిచేలు పొట్ట పోసుకునే కీలక దశలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో భారీ వర్షానికి పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. వర్షం ఇలాగే కొనసాగితే పంట కుళ్లిపోయే ప్రమాదం ఉందని, ఎకరాకు భారీగా నష్టం వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎర్రకాలువ ఉధృతంగా ప్రవహించడంతో యనమదుర్రు డ్రెయిన్‌కు పోటెత్తింది. గణపవరం మండలంలోని ఎస్.కొండేపాడు వద్ద లోలెవెల్ వంతెనను వరద నీరు తాకుతోంది. పిప్పర వద్ద యనమదుర్రు వరద భారీగా పెరిగింది. ఇటీవల వర్షాలకు యనమదుర్రు పరివాహక గ్రామాల ఆయకట్టు వరిచేలు దెబ్బతిన్నాయి. ఇప్పటికే అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. దుర్గాపురం, లంకపేట, మెంటేవారితోట, చేపల మార్కెట్‌తోపాటు 21, 26, 28, 38, 39వ వార్డుల్లోకి వర్షపు నీరు చేరింది. గృహాల్లోకి సైతం నీరు చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆయిల్ ఇంజిన్ల మోటార్లతో నీటిని బయటకుతోడేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

పెనుగొండ రూరల్ : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో మంగళవారం ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తూనే ఉంది. దీంతో జీవనం స్తంభించింది. మండలంలోని చెరుకువాడ, వడలి, సిద్ధాంతం, చినమలం, నడిపూడి, మునమర్రు, కొఠాలపర్రు గ్రామాల్లో వర్షపు నీరు చేరింది. రహదారులు మునిగిపోవడంతో వాహనదారులు, విద్యార్థులు, ఉద్యోగులు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. ఈ వర్షం కొనసాగితే పంటలకు నష్టం వాటిల్లే అవకాశముందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

పాలకొల్లు రూరల్ : మండలంలో ఉదయం నుంచి ఎడతెరిపిలేని వర్షం పడింది. పాలకొల్లు నుండి భీమవరం వెళ్లే ప్రధాన రహదారి భగ్గేశ్వరం వద్ద వర్షపు నీటితో నిండిపోయి వాహనదారులకు ఆటంకంగా మారాయి. విద్యార్థుల నుంచి ప్రజలు వివిధ పనులకు వెళ్లేవారు ఇబ్బందులు పడ్డారు. ప్రధానరహదారి నీటితో నిండిపోయింది.

పాలకొల్లు : పట్టణంలో మంగళవారం ఉదయం కుండపోత వర్షం పడింది. దీంతో ఆఫీసులు, కళాశాలకు వెళ్లే వారు తడిచి ముద్దయ్యారు. చిరు వ్యాపారులు వర్షంతో నానా పాట్లు పడ్డారు. భవన నిర్మాణ కార్మికులు పనిలేక ఖాళీగా ఉన్నారు. మున్సిపల్ కమిషనర్ బి.విజయ సారథి పలు రోడ్లు పరిశీలించి డ్రెయిన్లలో సిల్ట్ తీయించారు.

ఉండి : తెల్లవారుజాము నుంచి కురుస్తున్న వర్షానికి మండలంలోని పల్లపు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. ఉండి బాలాజీ రావు పేట, రాజులపేటలోని డ్రెయినేజీ నీరు రహదారి పైకి చేరడంతో మోకాళ్ల లోతు నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీనివల్ల వైరల్ జ్వరాలు వ్యాప్తి చెందే అవకాశం ఉందని, వెంటనే డ్రెయినేజీలు బాగు చేయించాలని స్థానికులు కోరుకుంటున్నారు.

పెనుమంట్ర: పొలమూరు శివారు నవుడూరు జంక్షన్ వద్ద జలమయమైన ప్రధాన రహదారి

ఆచంట: మంగళవారం ఉదయం నుంచి 11 గంటల వరకూ ఏకధాటిగా వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమలమయ్యాయి. ఆచంట, కొడమంచిలి, పెదమల్లం, కోడేరు, కరుగోరుమిల్లి, కందరవల్లి, భీమలాపురం, వల్లూరు, పెనుమంచిలి, ఆచంట వేమవరం గ్రామాల్లో ఆవాసాల మధ్య నీరు చేరింది. దీంతో ప్రజల రాకపోకులకు అంతరాయం ఏర్పడింది. ఆచంట - మార్టేరు ప్రధాన రహదారి నీట మునగడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఆచంట కచేరీ సెంటర్ పూర్తిగా నీట మునిగింది.

పెనుమంట్ర : మండలంలో ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి గ్రామాల్లో వీధులు, రోడ్లు పూర్తిగా జలమయమయ్యాయి. వీధులు మురికి కూపాలుగా మారాయి.

తాడేపల్లిగూడెం : మంగళవారం తెల్లవారుజాము నుండి మధ్యాహ్నం 12:30 వరకూ ఎడతెరిపిలేని వర్షం కురిసింది. పట్టణంలోని పల్లపు ప్రాంతాలన్నీ నీటితో నిండిపోయి వాహనదారులకు ఆటంకంగా మారాయి. దీంతో విద్యార్థులు, చిరు వ్యాపారులు, వివిధ పనులకు వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆర్‌టిసి బస్టాండ్, తాలూకాఫీస్ సెంటర్, మసీదు రోడ్డు, మున్సిపల్ ఆఫీస్ రోడ్డు, రైల్వే స్టేషన్ రోడ్డులో కొంత సమయం వర్షపు నీరు ఎటూ వెళ్లక వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

పెనుగొండ : మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి రోడ్లు అధ్వానంగా మారాయి. ప్రధాన రహదారులన్నీ గోతులమయంగా మారి వర్షపు నీటితో నిండిపోయాయి. దీంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ముఖ్యంగా పెనుగొండ - మార్టేరు రోడ్డుపై భారీ గోతులు పడ్డాయి. గోతుల వద్ద కనీసం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

డిఆర్‌డిఎ పీడీకి వినతి అందిస్తున్న విఒఎలు

సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం ఉధృతం

రాజకీయ వేధింపులు ఆపాలి

విఒఎల సంఘం జిల్లా కార్యదర్శి నిర్మలాదేవి

పాలకులు చెప్పేదొకటి.. చేసేది మరొకటి

సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ప్రతాప్

జోరు వర్షంలోనూ గర్జించిన విఒఎలు

ప్రజాశక్తి - భీమవరం

తమ సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని విఒఎలు కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తమను అగౌరవపరుస్తూ.. మహిళా సాధికారతే లక్ష్యం అని నీతులు చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు. స్థానిక డిఆర్‌డిఎ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విఒఎలు మంగళవారం నిరసన తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి విఒఎలు వర్షాన్ని సైతం లెక్క చేయకుండా వందలాది మంది తరలొచ్చారు. ఎన్నిసార్లు మొత్తుకున్నా సమస్యలు పరిష్కరించకపోవడంపై నినదించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పివి.ప్రతాప్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు విఒఎలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. కేవలం సభలకు జన సమీకరణ విషయంలోనే విఒఎలు గుర్తుకొస్తున్నారని ఆరోపించారు. కనీస వేతనాలు లేక, ఇచ్చే వేతనాలు కూడా నెలలు తరబడి బకాయిలు పెడితే ఎలా బతుకుతారని ప్రశ్నించారు. సిఐటియు జిల్లా నాయకులు ఎం.ఆంజనేయులు మాట్లాడుతూ ఇటీవల కాలంలో రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, ఉద్యోగులు, ఇలా అన్ని తరగతుల ప్రజలు ఆందోళన చేస్తున్నారన్నారు. ఇప్పటికే అనేక సందర్భాల్లో మండల స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు విఒఎలు కూడా ఆందోళన చేసి ప్రభుత్వానికి వినతిపత్రాలు అందజేసినప్పటికీ సమస్యలు పరిష్కరించకపోవడంతో రోడ్డెక్కాల్సి వచ్చిందని, దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఇవే విధానాలు కొనసాగితే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విఒఎల సంఘం జిల్లా కార్యదర్శి నిర్మలాదేవి మాట్లాడుతూ రాజకీయ ఒత్తిళ్ల ఆపాలని డిమాండ్ చేశారు. ఆన్‌లైన్ యాప్‌ల పని భారంతో విఒఎలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం డిఆర్‌డిఎ పీడీ వేణుగోపాల్‌కు వినతిపత్రం అందజేశారు. దీనిపై ఆయన స్పందించి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. జాయింట్ సమావేశం ఏర్పాటుకు ప్రయత్నం చేస్తామన్నారు. గ్రామ సంఘాలను బలపరచడం ద్వారా కొన్ని సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఇంజేటి శ్రీనివాస్, విఒఎల సంఘం జిల్లా అధ్యక్షులు నాగిడి గోవిందమ్మ, జి.లక్ష్మి, ఎ.సుబ్బలక్ష్మి, పుష్పలత, రమ్య, వరలక్ష్మి, నాగమణి, విజయలక్ష్మి, హబీబా, విఒఎలు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల నిర్మాణాలను పరిశీలిస్తున్న నేతలు

ప్రభుత్వమే వైద్య కళాశాలను నడపాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్

పాలకొల్లు మెడికల్ కాలేజీ ప్రాంతాన్ని పరిశీలించిన సిపిఎం బృందం

ప్రజాశక్తి - పాలకొల్లు

ప్రభుత్వమే వైద్య కళాశాలను నడపాలని, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రయివేటుపరం అంటే విద్యను వ్యాపారం చేయడమేనని సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ డిమాండ్ చేశారు. దగ్గులూరు గ్రామంలో మెడికల్ కాలేజీ స్థలాన్ని మంగళవారం సిపిఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ మీడియాతో మాట్లాడుతూ దగ్గులూరు గ్రామంలో మెడికల్ కాలేజీ నిర్మాణం పేరుతో 60 ఎకరాల భూమిని సేకరించారని గుర్తు చేశారు. ల్యాండ్ ఫిల్లింగ్ పూర్తి చేసి, ఫౌండేషన్ ప్రాథమిక స్థాయిలో ఉందన్నారు. 2025 ఆగస్టు రెండో తేదీ నాటికి పనులు పూర్తి చేస్తామని గత ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ప్రభుత్వం మారడంతో నిర్మాణ పనులన్నీ ఆగిపోయాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరంన్నర కాలం పూర్తవుతున్నా నేటికీ ప్రభుత్వ మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు కొనసాగించకపోగా, దీన్ని పిపిపి పద్ధతిలో అభివృద్ధి చేస్తామని ప్రయివేటు వాళ్లకు అప్పగించడం అన్యాయమన్నారు. ఇప్పటికే విద్యారంగం ప్రయివేటీకరణ వల్ల కేజీ టు పీజీ వరకు విద్య ఖరీదుగా మారిందని, దీనివల్ల విద్యార్థుల తల్లిదండ్రులు అప్పుల పాలైపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య విద్యను అభివృద్ధి చేసి రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు వైద్య విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం ప్రయివేట్ వ్యక్తులకు కట్టబెట్టాలని చూడటం దారుణమన్నారు. దీనివల్ల వైద్య విద్య మరింత ఖరీదుగా మారి డబ్బు ఉన్నవారికే విద్య అన్నట్లు మారుతుందన్నారు. సంపద సృష్టించి ప్రజలకు పంచుతానని చెబుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు అందుకు విరుద్ధంగా పిపిపి పేరిట ప్రభుత్వ వైద్య విద్యను సంపన్నులకు కట్టబెట్టి వారిని అభివృద్ధి చేస్తున్నారని మండిపడ్డారు. ప్రయివేట్ వ్యక్తులు పెట్టుబడి పెట్టడం అంటేనే లాభం కోసమని, అలాంటిది సేవ చేయాలని పెట్టుబడి పెట్టినోళ్లు ఎలా ఆలోచిస్తారో ప్రజలకు చెప్పాలని అన్నారు. సూపర్ సిక్స్ హామీలను నమ్మి ఓట్లేస్తే ఇప్పుడు ఆ ప్రజలకు విద్య, వైద్యం దూరం చేసేలా కూటమి ప్రభుత్వం విధానాలను అవలంబిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణం ప్రభుత్వ వైద్య కళాశాలను పిపిపి పద్ధతి నుంచి తొలగించి, ప్రభుత్వమే కళాశాలలను నిర్మించి నడపాలని గోపాలన్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజా పోరాటానికి సిద్ధపడతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కానేటి బాలరాజు, పాలకొల్లు ఏరియా కార్యదర్శి జవ్వాది శ్రీనివాస్, నాయకులు బాతిరెడ్డి జార్జి, కె.క్రాంతిబాబు, గొల్ల ఏడుకొండలు, టి.శ్రీనివాస్, ఎస్.మాణిక్యం, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా మహాసభ - జిల్లా నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు అందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని అంగనవాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ 9వ జిల్లా మహాసభ డిమాండ్ చేసింది. స్థానిక కిరాణా వర్తక సంఘం భవనంలో సోమవారం జరిగిన యూనియన్ 9వ జిల్లా మహాసభలో పలు తీర్మానాలు ఆమోదించారు. అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసే ఆహర పదార్థాలు నాణ్యమైనవి సరఫరా చేయాలని, ఉద్యోగ నియామకాల్లో రాజకీయ నాయకుల జోక్యం నివారించాలని మహాసభ డిమాండ్ చేసింది. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా కె.ఝాన్సీ, ప్రధాన కార్యదర్శిగా డి.కళ్యాణి, కోశాధికారిగా కె.తులసి, ఆఫీసు బేరర్స్‌గా ఎమ్‌డి.హసీనా, వై.రాణి, శ్రీదేవి, మహాలక్ష్మి, పెద్దింట్లు శ్యామల, విజయలక్ష్మి, పైడేశ్వరి, మధుశీల, అన్నపూర్ణతోపాటు మరో 13 మంది సభ్యులుగా జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నెల 20, 21 తేదీల్లో ఒంగోలులో జరిగే రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

అంగన్వాడీల నూతన జిల్లా కమిటీ

విద్యుత్ బస్సులను ప్రభుత్వమే నిర్వహించాలి

ఘనంగా ఎస్‌డబ్ల్యుఎఫ్ డిపో మహాసభ

ప్రజాశక్తి - తణుకు

విద్యుత్ బస్సులను ప్రభుత్వమే ఆర్‌టిసి ద్వారా నిర్వహించాలని సిఐటియు జిల్లా నాయకులు కామన మునిస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్‌టిసి ఎస్‌డబ్ల్యుఎఫ్ యూనియన్ తణుకు డిపో మహాసభ ప్రసాద్ అధ్యక్షతన మంగళవారం స్థానిక అమరవీరుల భవనంలో జరిగింది. ఈ మహాసభలో మునిస్వామి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యుత్ బస్సుల పథకం పేరుతో సబ్సిడీతో కూడిన విద్యుత్ బస్సులను రాష్ట్ర ప్రభుత్వాలకు ఇస్తుందన్నారు. వీటిని రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించకుండా ప్రైవేటు వ్యక్తులకు ఇస్తున్నారని, ఇది సరైన విధానం కాదని అన్నారు. స్త్రీ శక్తి అమలుకు కార్మిక సంఘాలు వ్యతిరేకం కాదని, దాంతోపాటు కార్మికుల ఇబ్బందులను కూడా ప్రభుత్వం పరిశీలించి పరిష్కరించాలని కోరారు. ఉచిత బస్సు విధానం వల్ల కార్మికులపై పని భారం పెరుగుతుందన్నారు. బస్సుల సంఖ్య, కార్మికుల సంఖ్య పెంచకుండా పథకాన్ని అమలు చేయడం ప్రభుత్వ అనాలోచిత విధానం అని మునిస్వామి అన్నారు. ముందుగా సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షులుగా కొమరపూరి నూకరాజు, ఉపాధ్యక్షులుగా చింతల రామకృష్ణ, తరిపట్ల వెంకట శ్రీనివాసమూర్తి, కార్యదర్శిగా నూతలపాటి శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా కొమ్మలకుల గణేష్, నాగ వెంకటసాయి కుమార్, కొండా బత్తుల నాగ వెంకట సూర్య చంద్రరావు, కోశాధికారిగా అనంతపల్లి ప్రసాద్, రామేశ్వరపు నాగ వెంకట దుర్గారావు, ప్రచార కార్యదర్శిగా పేకేటి వెంకట సత్యనారాయణ ఎన్నికయ్యారు.

మాట్లాడుతున్న ఎస్‌డబ్ల్యుఎఫ్ నేత మూర్తి

తాడేపల్లిగూడెం: ఆర్‌టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం స్థానిక ఆర్‌టిసి డిపో వద్ద నిర్వహించారు. తొలుత ఫెడరేషన్ జెండాను బోడా పెంటమ్మ ఆవిష్కరించారు. సిఐటియు పట్టణ కార్యదర్శి కరెడ్ల రామకృష్ణ మాట్లాడుతూ ఆర్‌టిసి ఉద్యోగ, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆరేళ్లుగా పెండింగ్లో ఉన్న ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలని, ఖాళీగా ఉన్న 10 వేల మంది పోస్టుల భర్తీ వెంటనే చేపట్టాలని కోరారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ సెక్రటరీ రాజశేఖర్ మాట్లాడుతూ కారుణ్య నియామకాలు చేపట్టాలని, ఉద్యోగులపై యాజమాన్యం ఒత్తిడి తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ఎస్‌డబ్ల్యుఎఫ్ ప్రెసిడెంట్ కెవి.రావు, నేతలు ఆర్‌వి.ఆంజనేయులు, సిహెచ్.భాస్కర్‌రావు, బహుజన నాయకులు కె.రాజేష్‌బాబు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు అప్పారావు, కొండ, వీరన్న, ప్రసాదు, గోవిందు, లైసెన్స్ పోర్టర్స్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఎఎంసి పాలకవర్గ ప్రమాణ స్వీకారం

హాజరైన కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ

ప్రజాశక్తి - భీమవరం టౌన్

భీమవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం స్థానిక ఎఎంసి ప్రాంగణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఎంఎల్‌ఎ పులపర్తి రామాంజనేయులు నూతన పాలకవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఛైర్‌పర్సన్‌గా కలిదిండి సుజాత రామచంద్రరాజు, వైస్ ఛైర్మన్‌గా బండి రమేష్‌కుమార్, 13 మంది డైరెక్టర్లు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ముఖ్యఅతిథి కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్‌వర్మ మాట్లాడుతూ జిల్లాలో ప్రతిష్టాత్మకమైన భీమవరం ఎఎంసిని నూతన పాలకవర్గం అభివృద్ధిపథంలో నడిపించాలన్నారు. కూటమి ప్రభుత్వంపై వైసిపి తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని కోరారు. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ నూతన పాలకవర్గం రైతులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఎంఎల్‌ఎ పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ రైతుల అవసరాలకు తగ్గట్టుగా వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన వ్యవసాయ విధానాల ద్వారా రైతులకు మేలు చేకూర్చాలన్నారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ భీమవరం ఎఎంసి ఛైర్‌పర్సన్‌గా తొలిసారి మహిళ నియమితులు కావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ, ఎంఎల్‌సి పేరాబత్తుల రాజశేఖరం, ఆచంట ఎంఎల్‌ఎ పితాని సత్యనారాయణ, ఎపి కాపు కార్పొరేషన్ ఛైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, ఎపి మహిళా ఆర్థిక సహకార కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పీతల సుజాత, ఎపి భవన, ఇతర కార్మికుల సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ వలవల మల్లికార్జునరావు టిడిపి నరసాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, ఎపిఐఐసి ఛైర్మన్ మంతెన రామరాజు, జనసేన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు, బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు, వేండ్ర శ్రీనివాస్, జనసేన జిల్లా కార్యదర్శి చెనమల్ల చంద్రశేఖర్, ప్రముఖులు పాల్గొన్నారు.



పాలకవర్గాన్ని అభినందిస్తున్న మంత్రులు, ప్రముఖులు

రూట్ అనుమతి లేకుండానే పంటు రాకపోకలు

బోట్ సూపరింటెండెంట్ తనిఖీల్లో వెల్లడి

మూడు రోజుల్లో అనుమతి తీసుకోకపోతే పంటు నిలిపివేస్తామని హెచ్చరిక

ప్రజాశక్తి - నరసాపురం

నదిలో ప్రయాణించే బోటు, పంటు, లాంచీ వంటి వాటికి లైసెన్స్‌తోపాటు రూట్ అనుమతి కూడా ఉండాలి. ఈ విషయం తెలియకుండానే నరసాపురం-నఖినేటిపల్లి రేవుల మధ్య పంటును నిర్వాహకులు నడిపేస్తున్నారు. మంగళవారం ధవళేశ్వరం బోటు సూపరింటెండెంట్ మూర్తి రాజు, నరసాపురం ఏటిగట్టుశాఖ ఎఇ పవన్, ఎంపిడిఒ వీరభద్రరావుతో కలిసి మాధవాయిపాలెం రేవును సందర్శించారు. పంటు ఫిట్‌నెస్‌ను పరిశీలించారు. రికార్డులు, రోజువారీ ప్రయాణికుల వివరాలు, లైఫ్ జాకెట్లను పరిశీలించారు. అనంతరం రూట్ అనుమతి కోరగా తమకు మండల పరిషత్ ఇవ్వలేదని నిర్వాహకులు చెప్పారు. ఇటు ఎంపిడిఒ కూడా ఇంత వరకు ఈ విషయం తమకు తెలియదని చెప్పారు. రూట్ అనుమతి తప్పనిసరి అని మూర్తిరాజు సూచించి, మూడు రోజుల్లో అనుమతి తీసుకోకపోతే నిబంధనల ప్రకారం పంటు రాకపోకలను ఆపివేస్తామన్నారు.

పంటు నిర్వాహకులతో మాట్లాడుతున్న అధికారులు

ఉపాధ్యాయుల పట్ల వివక్ష తగదు

కలెక్టరేట్ వద్ద నిరసనలో ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రకాశం

ప్రజాశక్తి - భీమవరం

కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల వివక్ష చూపించడం తగదని ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జి.ప్రకాశం మండిపడ్డారు. అధికారం చేపట్టి 15 నెలలు గడుస్తున్నా ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు నేటికీ అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం అత్యంత దుర్మార్గమని విమర్శించారు. ఆర్థిక, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎపిటిఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రకాశం మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న నాలుగు డిఎలను విడుదల చేయాలన్నారు. వెంటనే పిఆర్‌సి కమిషన్ వేసి, 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని కోరారు. ప్రధాన కార్యదర్శి బివి.నారాయణ మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, కేంద్రం మెమో నెంబర్.57 ప్రకారం 2003 డిఎస్‌సి వారికి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, అన్ని రకాల బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. జిల్లా గౌరవాధ్యక్షులు పిఎన్‌వి.ప్రసాద్ మాట్లాడుతూ ఇహెచ్‌ఎస్ పరిమితిని రూ.25 లక్షల వరకు పెంచాలని, అన్ని రకాల యాప్‌లను రద్దు చేయాలని, అసెస్‌మెంట్ బుక్‌లెట్ విధానాలను రద్దు చేయాలని, ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని కోరారు. అనంతరం కలెక్టరేట్ ఎఒకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నేతలు జనార్ధనస్వామి, లంకా రాజు, జి.ప్రసన్నకుమార్, సిహెచ్‌వి. సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల మధ్య వివాదం

పెద్దల జోక్యంతో తీవ్రం.. విద్యార్థికి గాయాలు – రంగంలోకి పోలీసులు

నరసాపురం:పట్టణంలోని పేటపాలెం మున్సిపల్ హైస్కూల్లో పదో తరగతి విద్యార్థుల ఇద్దరి మధ్య వివాదం చోటుచేసుకోగా, ఒక విద్యార్థి కుటుంబీకులు నేరుగా స్కూల్ కు వచ్చి మరో విద్యార్థిపై దాడికి దిగడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. లక్ష్మణేశ్వరానికి చెందిన ఇద్దరు విద్యార్థుల మధ్య వివాదం నెలకొనగా రమేష్ కుటుంబీకులు సాయిపై స్కూల్ తరగతి గదిలోనే దాడికి దిగారు. హెచ్ఎం అక్కడికి చేరుకుని వారిని నిలువరించి సాయికి సపర్యలు చేశారు. అనంతరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. విషయం తెలిసిన సాయి కుటుంబీకులు అక్కడికి చేరుకుని ఆందోళన చేపట్టడంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. రంగంలోకి దిగిన పోలీసులు తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని చెప్పారు. ఎంఇఒలు పుష్పరాజ్యం, జాన్ ప్రభాకర్ స్కూల్ కు చేరుకుని జరిగిన ఘటనపై ఆరా తీశారు.

కౌలు రైతుల సమస్యలపై 22న చలో అసెంబ్లీ

ప్రజాశక్తి – భీమవరం

ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తున్న కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, పంటకు పెట్టుబడి సాయం ఇవ్వాలని ఏపీ కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 22న చలో అసెంబ్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు ఉండుర్తి శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు తెలిపారు. ఈ మేరకు మంగళవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. భూ యజమాను సంతకంతో సంబంధం లేకుండా కౌలు గుర్తింపు కార్డులు ఇచ్చేలా ప్రభుత్వం తయారు చేసిన ముసాయిదా చట్టాన్ని రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదించి అమలు చేయాలని పేర్కొన్నారు. కౌలుదారులందరికీ పంట నమోదు చేయించి పెట్టుబడిసాయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణం నూతన కౌలు చట్టాన్ని తీసుకుని రావాలని, కులంతో సంబంధం లేకుండా కౌలు రైతులందరికీ పెట్టుబడి సాయం ఇవ్వాలని కోరుతూ ఈ నెల 22న చేపట్టిన చలో అసెంబ్లీకి కౌలురైతులంతా తరలిరావాలని పిలుపునిచ్చారు.

ప్రొఫెసర్ ఇంద్రారెడ్డికి డాక్టరేట్

ప్రజాశక్తి – భీమవరం టౌన్

ఎస్ఆర్కెఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో మెకానికల్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం.ఇంద్రారెడ్డి చెన్నయ్ లోని ఎస్ఆర్ఎం ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నుంచి డాక్టరేట్ అందుకున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ కెవి.మురళీకృష్ణం రాజు చెప్పారు. ఈ సందర్భంగా ఇంద్రారెడ్డిని కళాశాల యాజమాన్యం తరఫున సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిషాంత్ వర్మ మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఎస్ఆర్ఎం ఇన్స్టిట్యూట్ ప్రొఫెసర్ ఎస్.ప్రభు పర్యవేక్షణలో ఎన్ఐటి సూరత్కల్ కు చెందిన ప్రొఫెసర్ రంజిత్ కుమార్ సాహు కో గైడ్‌గా తాను "డెవలప్మెంట్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ బనానా లీఫ్ బేస్డ్ సెల్యూలోసిక్ మైక్రో ఫిల్లర్స్ విత్ హైబ్రిడ్ బాసల్ట్, జూట్ రీ ఇన్ఫోర్స్ డ్ ఎపోక్సీ కంపోజిట్" అంశంపై చేసిన పరిశోధనకు గాను యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసిందన్నారు. ఇంద్రారెడ్డిని మెకానికల్ ఇంజినీరింగ్ హెడ్ కలిదిండి సీతారామరాజు, సీనియర్ ప్రొఫెసర్ పి.రామ్మూర్తి రాజు, డిన్ క్యూ ఎసి డాక్టర్ ఎస్.రాజేష్ అభినందించారు.

పాలకొల్లులో యునైటెడ్ ఆసుపత్రి ప్రారంభం

హాజరైన కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర మంత్రి రామానాయుడు

ప్రజాశక్తి – పాలకొల్లు

పాలకొల్లులో నూతనంగా ఏర్పాటు చేసిన యునైటెడ్ ఆసుపత్రులను కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైతన్య సంస్థల వ్యవస్థాపక ఛైర్మన్ కిమ్స్, మెడ్ యునైటెడ్ ఆసుపత్రుల ఛైర్మన్ కెవివి సత్యనారాయణ రాజు (చైతన్య రాజు) అధ్యక్షతన, కిమ్స్ వైద్య సంస్థలు మెడ్ యునైటెడ్ ఆసుపత్రుల మేనేజింగ్ డైరెక్టర్ కె.రవికిరణ్ వర్మ ఆధ్వర్యంలో జరిగిన సభలో ముఖ్యఅతిథిగా కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైద్య రంగంలో అత్యంత ఆధునీకత చోటు చేసుకుంటోందన్నారు. చైతన్య రాజు ఆధ్వర్యంలో పాలకొల్లులో మెడ్ యునైటెడ్ ఆసుపత్రి ప్రారంభించడం వైద్య రంగంలో మరో విప్లవం అన్నారు. రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ గుండె నొప్పితో ఇతర ప్రాంతాలకు పరుగులు తీయాల్సిన అవసరం లేకుండా అధునాతన కాథలాబ్ సౌకర్యంతో పాటు బ్రెయిన్ స్ట్రోక్‌లకు అడ్డుకట్ట వేసే న్యూరాలజీ సేవలు కూడా ఇప్పుడు పాలకొల్లు పరిసర ప్రాంత ప్రజలకు యునైటెడ్ హాస్పటల్ ప్రారంభంతో అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. గతంలో తాను చేసిన విజ్ఞప్తి మేరకు చైతన్య రాజు రవికిరణ్ వర్మ పాలకొల్లులో ఈ ఆసుపత్రిని ప్రారంభించారన్నారు. సభాధ్యక్షులు సంస్థ ఛైర్మన్ చైతన్య రాజు మాట్లాడుతూ ఎఐ ఆధారిత పరికరాలు వ్యాధి నిరోధక ఆరోగ్య పరీక్షలు వంటి అవసరాలను మెడ్ యునైటెడ్ ఆసుపత్రి తీరుస్తుందన్నారు. కిమ్స్, మెడ్ యునైటెడ్ సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ రవికిరణ్ వర్మ మాట్లాడారు. పాలకొల్లులోని జిన్నూరు బాబు (డిటిడిసి బాబు) స్థానిక ఆహ్వానం హోటల్ యజమాని శ్రీరామ్ తమ వద్ద పనిచేసే సిబ్బందికి ఆయు భరోసా పథకం వర్తింపజేయాలని కోరుతూ అవసరమైన సొమ్ముతో చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమలాపురం, ముమ్మిడివరం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు, దాట్ల సుబ్బరాజు, ఎంఎల్‌సిలు పేరాబత్తుల రాజశేఖర్, బొర్రా గోపీ మూర్తి, మాజీ ఎంఎల్‌సిలు మేకా శేషుబాబు, అంగర రామ్మోహన్, బాబ్జీ పాల్గొన్నారు.

ఆసుపత్రిని ప్రారంభిస్తున్న కేంద్ర, రాష్ట్ర మంత్రులు

ఉద్యోగాలు సాధించిన వారికి సత్కారం

ప్రజాశక్తి – భీమవరం టౌన్

ఈ ఏడాది మెగా డిఎస్‌సిలో స్కూల్ అసిస్టెంట్లుగా ఎంపికైన నలుగురిని శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో ఎండిఒ కార్యాలయంలో మంగళవారం సత్కరించారు. ఎండిఒ నూకల గంగాధర్ మాట్లాడుతూ వీరు ఉత్తమ బాధ్యతలు నిర్వర్తించి మంచి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. కార్యక్రమ నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ భీమవరం మున్సిపాలిటిలో పని చేస్తున్న జి.కవిత, మోకా ఆదిలక్ష్మి, చేనేత వస్త్రాలయంలో పని చేస్తున్న పి.అనిల్ కుమార్, సచివాలయ ఉద్యోగి గుంటుపల్లి నాగేశ్వరరావు డిఎస్‌సిలో స్కూల్ అసిస్టెంట్లుగా ఎంపికయ్యారని తెలిపారు. కార్యక్రమంలో కొండ్రు శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది రమేష్ పాల్గొన్నారు.

ఉండి : సచివాలయ కార్యదర్శిగా ఉద్యోగం చేస్తున్న ఉండికి చెందిన మజ్జి జ్ఞానేశ్వరి నేడు మెగా డిఎస్‌సిలో గణిత శాస్త్ర విభాగంలో స్కూల్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తాను భర్త, పిల్లలు, అత్తమామలను చూసుకుంటూ విజేతగా నిలిచానని తెలిపారు. మొదటి నుంచి టీచింగ్‌పై మక్కువ ఎక్కువ తెలిపారు.

పెనుమంట్ర : మండలంలోని ఏడుగురు ఉపాధ్యాయ కొలువులు సాధించారు. మార్టేరుకు చెందిన వెలగల రమ్య ఇంగ్లీష్ విభాగంలో స్కూల్ అసిస్టెంట్‌గా, నెగ్గిపూడికి చంఎదిన సత్తి చాందిని హిందీ పండిట్‌గా, నెలమూరుకు చెందిన కోయ సుభాష్ ఎస్‌జిటిగా, పొలమూరుకు చెందిన తోట సాయి లక్ష్మి ఎస్‌జిటిగా, ఫిజికల్ డైరెక్టర్ విభాగంలో మార్టేరుకు చెందిన సబ్బిళ్ల ఆదిత్యా రెడ్డి, సత్తి తేజా కృష్ణా రెడ్డి, పొలమూరుకు చెందిన సరిపల్లి శ్రీనివాస్ ఉద్యోగాలు సాధించారు.

వాహన మిత్రను సద్వినియోగం చేసుకోండి

ఉండి:రాష్ట్ర ప్రభుత్వం ఆటో, క్యాబ్ యజమానులకు ఆర్థిక సహకారం అందించాలని ఆలోచనలో వాహన మిత్ర పథకాన్ని తీసుకొచ్చిందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని మహదేవపట్నం గ్రామ పంచాయతీ కార్యదర్శి కేసిరెడ్డి గోపాలకృష్ణ అన్నారు. మంగళవారం మహదేవపట్నం సచివాలయం వద్ద ఆటో యజమానుల నుంచి వివరాలను సేకరించి ఆన్‌లైన్లో రిజిస్ట్రేషన్ నిర్వహిస్తున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. సొంత ఆటో యజమానులు సచివాలయం వద్ద ఈ నెల 19వ తేదీలోపు తమ వివరాలు నమోదు చేయించుకోవాలన్నారు.

ఆక్వాజ్ జోన్ సర్వేను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలి

భీమవరం :జిల్లాలో ఆక్వా జోన్ సర్వేను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లో జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి ఆక్వా జూన్ సర్వేపై జిల్లాలోని మత్స్యశాఖ అధికారులతో సమీక్షించారు. మత్స్య శాఖ అధికారులు జెసికి వివరాలు వెల్లడించారు. జిల్లాలో 1,32,562.72 ఎకరాల విస్తీర్ణంలో ఆక్వా సాగు జరుగుతుందన్నారు. జెసి మాట్లాడుతూ మత్స్యశాఖ అధికారులు నిబంధనలు మేరకే ఆక్వా జోన్ సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. ఆక్వా జోన్ సర్వేలో అర్హత గల చెరువులను, పంటకు అనుకూలంగా లేని ముంపు ప్రాంతాలను మాత్రమే కొత్తగా చెరువులు తవ్వుకునేందుకు ఆక్వా జోన్ లో చేర్చాలన్నారు. కార్యక్రమంలో గణపవరం, నరసాపురం, భీమవరం 1, 2 మత్స్య శాఖ సహాయ సంచాలకులు ఆర్‌వివిఎస్.ప్రసాద్, ఎల్ఎల్ఎన్.రాజు, సిహెచ్ రాంబాబు, ఎన్.వెంకటేశ్వరరావు, ఫిషరీస్ డెవలప్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

ఓజోన్ పొర పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి – నరసాపురం

స్థానిక శ్రీవైఎన్ కళాశాల సామాజిక సేవా విభాగం, డిపార్ట్‌మెంట్ ఆఫ్ జాగ్రఫీ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ చింతపల్లి కనకారావు మాట్లాడుతూ ఓజోన్ పొర వాతావరణంలో ఒక భాగమని, ఇది సూర్యుని హానికరమైన యువి కిరణాల నుంచి భూమిని రక్షించే సహజ కవచాన్ని ఏర్పరుస్తుందని తెలిపారు. అనంతరం మొక్కలను నాటి, విద్యార్థులతో ఓజోన్ పొర పరిరక్షణపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ కమ్మిల రంగరావు, డీన్ గంధం శ్రీరామకృష్ణ, రసాయన శాస్త్ర విభాగాధిపతి ఆనంద్ కుమార్, భౌతికశాస్త్ర అధ్యాపకులు పాల్గొన్నారు.

గణపవరం : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చాణక్య కాలేజీలో ఓజోన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన ఐదుగురు విద్యార్థులకు కాలేజీ ప్రిన్సిపల్ అడబాల సూరిబాబు బహుమతులు అందజేశారు. డిగ్రీ కాలేజిలో ప్రపంచ ఓజోన్ దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులకు జాతీయ స్థాయి ఆన్‌లైన్ క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో వివిధ కళాశాలలకు చెందిన 101 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కాలేజీ ప్రిన్సిపల్ పి.నిర్మలాకుమారి మాట్లాడుతూ విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడానికి ఇలాంటి కార్యక్రమాలు కీలకం అన్నారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. వైస్ ప్రిన్సిపల్ కె.స్వరూపరాణి, లెక్చరర్లు శ్రీనివాస్‌రావు షేక్ పర్వీన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

పాలకోడేరు : వేండ్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జివివి.శ్రీనివాస్ అధ్యక్షతన పాఠశాల ఆవరణలో ఓజోన్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ ఓజోన్ పొర సూర్యుని నుంచి వచ్చే అత్యంత ప్రమాదకరమైన అతి లీలలో హిత ఎలక్ట్రోమాగ్నెట్ కిరణాల నుంచి భూమిపై ఉన్న జీవరాశిని కాపాడే రక్షణ కవచామన్నారు. తెలుగు టీచర్ నేషనల్ గ్రీన్ కోర్‌అవార్డు గ్రహీత పి.సాయిబాబు మాట్లాడారు.

భీమవరం టౌన్ : అనాకోడేరు, డిఎన్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. సభలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు రేపాక వెంకన్న బాబు ఓజోన్ పొర ఆవశ్యకతను గ్రహించాలన్నారు. సైన్సు టీచర్ వనజ, మరో సైన్స్ ఉపాధ్యాయిని జోత్స్న మాట్లాడారు. ఈ సందర్భంగా డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

అంగన్‌వాడీ కేంద్రాలను ఆహ్లాదకరంగా ఉంచాలి

పెనుమంట్ర:చిన్నారులకు ఆహ్లాదకరంగా అంగన్వాడీ కేంద్రాలు ఉంచాలని, అప్పుడే పిల్లలు కేంద్రానికి రావడానికి ఉత్సాహం చూపుతారని ఐసిడిఎస్ రీజనల్ జెడి బి.సుజాత రాణి తెలిపారు. మంగళవారం మండలంలోని ఎస్.ఇల్లిందలపర్రు, జుత్తిగ గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రాల్లోని ప్రీస్కూలు స్టాకులు, రికార్డులు, రిజిస్టర్లు, పోషణ వాటికనుఆమె పరిశీలించి మాట్లాడారు. ప్రీ స్కూల్ నమోదులు పెంచాలని, తల్లులకు అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలను జాయిన్ చేసేలాగా మోటివేషన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి అంగర కృష్ణకుమారి, సూపర్‌వైజర్ వి.వరలక్ష్మి పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో వేల్పూరు సొసైటీ : ఎంఎల్ఎ

తణుకు:క్రమశిక్షణ, పట్టుదలతో గతంలో పని చేసిన ఛైర్మన్లు వేల్పూరు సొసైటీని అభివృద్ధి పథంలో నిలిపారని ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. వేల్పూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంఎల్ఎ మాట్లాడారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి మళ్లీ తిరిగి చెల్లించే విధంగా రైతులు సహకారం అందిస్తున్నారన్నారన్నారు. ప్రస్తుతం సొసైటీలో రూ. 3.50 కోట్లు మేర డిపాజిట్లు ఉన్నాయన్నారు. అనంతరం వేల్పూరులోని గీతా మందిరంలో గ్రామ కూటమి నాయకులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి మాట్లాడారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంఎల్ఎను కలిసిన భవన నిర్మాణ సంఘం నేతలు

ప్రజాశక్తి – తాడేపల్లిగూడెం

భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డులో పెండింగ్‌లో ఉన్న క్లెయిముల పరిష్కారం సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తానని ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులకు హామీ ఇచ్చారు. శాసనసభ సమావేశాలు ఈనెల 18వ తేదీ నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో భవన నిర్మాణ కార్మిక సంఘం, ఎఐటియుసి నాయకులు మంగళవారం ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై ఎంఎల్ఎ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ సెస్సును కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎంఎల్ఎను కలిసిన వారిలో ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, భవననిర్మాణ కార్మిక సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు డి.సోమసుందర్, ఏరియా భవన నిర్మాణ కార్మికసంఘం అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

నేటి నుంచి స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్

ప్రజాశక్తి – పాలకొల్లు రూరల్

మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈనెల 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకూ స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిఎంహెచ్ఒ జి.గీతాబాయి తెలిపారు. మహిళల ఆరోగ్యాన్ని కాపాడి కుటుంబాలను బలపరిచే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో మీకు అందుబాటులో ఉన్న ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్య సేవలు పొందాలన్నారు. లంకలకోడేరు పిహెచ్‌సిలో 17న జరగబోయే కార్యక్రమం ఏర్పాట్లను డిఎంహెచ్ఒ పరిశీలించి సిబ్బందికి సలహాలు సూచనలు ఇచ్చారు. ఆమె వెంట ప్రత్యేక నోడల్ అధికారి డిపిఎంఒ ధనలక్ష్మి, డాక్టర్ ఎం.నవ్య జీవన్, డాక్టర్ జి.దినేష్, ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు తదితరులు ఉన్నారు.

కాళ్ల : కాళ్లలో ఈ నెల 17వ నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకూ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు కాళ్ల పిహెచ్‌సి డాక్టర్ సిహెచ్ వి.రంగం నాయుడు తెలిపారు. స్వస్తి నారీ సశక్త్ పరివార్ అభియాన్‌లో మండలంలోని ప్రతి గ్రామంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ పథకంలో భాగంగా వైద్య శిబిరం జరుగుతుందన్నారు. ఈ శిబిరంలో రక్తపోటు, మధుమేహం, నోరు, రొమ్ము, గర్భాశయ కేన్సర్లకు తదితర వ్యాధులకు ఆయుష్ సేవలు అందుతాయన్నారు. బుధవారం కాళ్ల పిహెచ్‌సిలో వైద్య శిబిరం ప్రారంభోత్సవం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పాస్‌పోర్ట్ పోయినది

పశ్చిమగోదావరి జిల్లా, నరసాపురం పట్టణం, శ్రీహరి పేట, బూరడ దుర్గా హరేష్ తండ్రి: సత్యనారాయణ అను నేను నా యొక్క పాస్పోర్ట్ పడిపోయింది. మా ఇంటి దగ్గర నుండి నరసాపురం మార్కెట్ లో ఉన్న జిరాక్స్ షాపుకి బైక్ పై వెళుతుండగా నా యొక్క పాస్పోర్ట్ పడిపోయింది. **పాస్పోర్ట్ నెంబర్ : T8541060** గల పాస్పోర్ట్ ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

బూరడ దుర్గా హరేష్
తండ్రి: బూరడ సత్యనారాయణ
డోర్ నెం: 5-1-69/43
కుళాయి చెరువు రోడ్డు, శ్రీహరి పేట
నరసాపురం పట్టణం, ప॥గో॥జిల్లా
సెల్ నెం: 93902 26687

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) పాలకొల్లు వారి కోర్టులో

E.P.No.22/2024 in O.S.No.190/2022

Between:
చెరుకూరి రాజేశ్వరి ...DHR
Vs
పెచ్చెటి వీర వెంకట సత్యనారాయణ ...JDR

JDR: పెచ్చెటి వీర వెంకట సత్యనారాయణ
S/o. సదాశివుడు, D.No: 45-2-21, వెలమగూడెం, పాలకొల్లు, ప॥గో॥జిల్లా, PJCJC

పై నెంబరు గ్రంథంలో DHR తన డిక్రీ బాకీ వసూళ్ళ కొరకు పిటీషన్ దాఖలా మీ షెడ్యూలు ఆస్తిని వేలం వేయించమని శ్రీ కోర్టు వారి ద్వారా మరియు రిజిష్టరు పోస్టు ద్వారా నోటీసులు జారీచేసినను ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనలేనందున ఈ పత్రికాముఖంగా నోటీసులు జారీ ఉత్తర్వులు కోర్టు వారు యిచ్చియున్నారు. కావున **ది. 24-09-2025** తేదిన ఉదయం గం. **10:30** ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట మీరు ప్రత్యక్షంగా గాని, లేదా న్యాయవాది ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలియచేసుకొనవలెను. లేనియెడల సదరు గ్రంథం మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియచేయడమైనది.

బొంతు నాగభూషణరావు (గాంధీ)
బొంతు ప్రతిభ
అడ్వకేట్స్
పాలకొల్లు
పాలకొల్లు
ది. 16-09-2025
సెల్: 98495 92095

ది సిటిజన్ కో- ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
CCS Estd. 1997
హెడ్ ఆఫీసు : 11-7-194, హుడా కాలనీ, సరూర్‌నగర్, హైదరాబాద్-500 035.
ఫోన్ నెం.040-42617061
Website : www.citizensociety.co.in

బంగారు ఆభరణముల బహిరంగ వేలము

బంగారు ఆభరణములపై మా భీమవరం శాఖ ద్వారా ఋణములు తీసుకున్న సంబంధికులందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా 30-06-2025 నాటికి ఎవరి ఖాతాలైతే బకాయిపడినవో (అనగా 30-06-2024 వరకు ఋణము తీసుకున్న ఋణగ్రహీతలు) అట్టి ఋణ గ్రహీతలచే సొసైటీలో తాకట్టు పెట్టబడిన బంగారు ఆభరణముల బహిరంగ వేలాన్ని ఎక్కడ ఎట్లా ఉన్నది అక్కడ, అలాగే ప్రాతిపదిక మీద 23-09-2025 మంగళవారం నాడు మా భీమవరం శాఖ ఆవరణలో ఉ.గం.10.30 ని.లకు నిర్వహించుటకు నిశ్చయింపబడినది. అట్టి ఖాతాల వివరములు భీమవరం బ్రాంచి నోటీసు బోర్డు యందు నందు పొందుపరచబడినవి.

ఆసక్తి కలవారు రూ.5000/- డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనవచ్చును. ఏ నోటీసు లేకుండా వేలం రద్దు చేయుటకు లేదా వాయిదా వేయుటకు సొసైటీకి హక్కు గలదు. పాటదారుల ఏ ఆఫరునైనా అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు సొసైటీకి హక్కుకలదు.

ఇతర వివరములకు భీమవరం శాఖాధికారి ఫోన్ : 8498055182 సంప్రదించగలరు / శాఖాధికారి

పురపాలక సంఘ కార్యాలయము
భీమవరం
వేలము నోటీసు

ఆర్.ఒ.సి. నెం.1547/2025/ఇ2/ఎ1, ది. 15-09-2025

ఐటమ్-1: భీమవరం పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో మరియు బుధవారం మార్కెట్ సర్వీస్ రిజర్వాయర్-1, మొదలగు ప్రదేశములలో పాడైపోయి ఉపయోగములో లేని వాహనములు మరియు ఇతర స్క్రాప్ మెటీరియల్ తరలించుకొని పోవుటకు గాను ది. 22-09-2025 సాయంత్రం గం॥ 4.00లకు భీమవరం పురపాలక సంఘ కార్యాలయములో శ్రీయుత కమీషనరు వారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును. సదరు వేలములో పాల్గొనదలచిన వారు రూ. 2,35,000/- లను డిపాజిట్‌గా చెల్లించి వేలము పాటలో పాల్గొనవలెను.

ఐటమ్-2 : 8వ వార్డు నందు గల చినరంగని పాలెం మునిసిపల్ ఎలిమెంటరీ పాఠశాల శిధిలావస్థ స్థితిలో ఉన్నందున సదరు రేకుల షెడ్డును నేలమట్టమునకు తొలగించి సదరు తొలగించబడిన స్క్రాప్ మెటీరియల్‌ను తరలించుకొని పోవుటకు గాను మరియు ఖాళీ స్థలముగా డిపార్ట్మెంటు వారికి అప్పగించుటకు గాను ది. 22-09-2025 సాయంత్రం గం॥ 4.00లకు భీమవరం పురపాలక సంఘ కార్యాలయములో బహిరంగ వేలము నిర్వహించబడును. సదరు వేలములో పాల్గొనదలచిన వారు రూ. 40,000/- లను డిపాజిట్‌గా చెల్లించి వేలము పాటలో పాల్గొనవలెను.

ఐటమ్-1: మరియు **2** ల పూర్తి వివరములను భీమవరం పురపాలక సంఘ కార్యాలయంలో సంప్రదించి తెలుసుకొనవలెను.

కమిషనర్
భీమవరం పురపాలక సంఘం

ప్రకటన

నా క్లయింట్ చిటకన యల్.వి.వి.యస్.యస్.వి. ప్రసాద్, తండ్రి : మల్లిఖార్జునరావు (లేటు) వారి సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు తండ్రిగారైన చిటకన మల్లిఖార్జునరావు గారు ఆయన జీవితకాలంలో అనుభవించిన స్థిర, చర ఆస్తులు ఆయన జీవితానంతరం కలుగజేసే హక్కులను నిర్దేశిస్తూ తేది : 11-10-2016న నమోదు కాని (అన్ రిజిష్టర్డ్) వీలునామా వ్రాయించి ఆయన పూర్తి సమ్మతిన అంగీకారంతో సదరు స్థిర, చర ఆస్తుల వివరాలను మరియు ఆ ఆస్తులను ఆయన సంతానం ఎలా అనుభవించాలో తెలియేసినారు. ఆ తదుపరి తేది 11-11-2018న ఆయన స్వర్గస్తులైనారు. ఈ వీలునామానే చివరి వీలునామాగా భావించి మరియు చిటకన మల్లిఖార్జునరావుగారి ఆదేశాల మేరకు స్థిర, చర ఆస్తుల వివరాలు పొందు పరుస్తూ తేది 30-3-2025 తేదీన పారీఖత్తు (పార్టీషన్) దస్తావేజును రిజిస్ట్రేషన్ చేసినారు. పార్టీషన్ దస్తావేజు నెం. 5031/2025 పైన తెలుపబడిన నమోదు కాని వీలునామా, పార్టీషన్ దస్తావేజు సంబంధిత అన్ని రకాల ఒరిజినల్ దస్తావేజులు, పట్టాదారు పాస్ పుస్తకాలు పూర్తిస్థాయి రికార్డ్ నా క్లయింట్ దగ్గర ఉన్నాయి. కావున వీలునామా మరియు పార్టీషన్ దస్తావేజు రీత్యా సంబంధిత ఆన్‌లైన్లు, పాస్‌బుక్‌ల జారీ, అమ్మకాలు, అనుభవించే విధానాలలోనూ ఎవరికైనా, ఏ విధమైన అభ్యంతరాలు ఉన్న యెడల ఈ ప్రకటన ప్రచురించిన తేదీ మొదలు (7) ఏడు దినములలోగా ఈ దిగువ తెలిపిన మా అడ్రస్‌కి తగిన ఆధారాలతో లిఖిత పూర్వకంగా తెలియజేయ గలరు. లేనియెడల ఎవరికి ఏ విధమైన అభ్యంతరాలు లేవని భావించబడును. గడువు తర్వాత వచ్చు ఏ విధమైన క్లయిమ్‌లు, అభ్యంతరాలు మా క్లయింట్‌ను ఏ విధమైన స్థిరపరచ జాలవని యావన్మందికి తెలియజేయు చున్నాను.

ఇట్లు
కె.సర్వేశ్వరరావు,
కె.అలేఖ్య,
న్యాయవాదులు,
డోర్‌నెం. 14-482, భగత్‌సింగ్ నగర్,
యన్‌టిఆర్ బస్టాప్ ప్రక్కన, యనమలకుదురు.
విజయవాడ. ఫోన్ : 95818 73334.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT :: ELURU
A.A.C.F. No. 100/2021
KAPIL CHITS (KOSTA) PVT. LTD.
Represented by its Legal Officer, E. Naga Raju, Eluru, West Godavari District. ...Disputant
AND
Pydipati Hanumantha Rao & Others ...Opponents

Notice to Opponents 1,3 & 4
1. Pydipati Hanumantha Rao, S/o. Satyanarayana, R/o. Q. No: 7, Police Line, Manjeera Block, Ameenapeta, Eluru, West Godavari District. **...(Opponent No. 1)**
2. Digamarthy Narasimha Rao, S/o. Sundara Rao, R/o. Plot No.303, Sri Sai Nilayam, Padamara Veedhi, Eluru, West Godavari District. **(Opponent No. 3)**
3. Talari Venkata Ramesh, S/o. Bhaskara Rao, R/o. D. No: 2-68/1, 5th ward, Bhagya Nagar, Tangellamudi, Eluru, West Godavari District. **(Opponent No. 4)**

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 26-09-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru on **26-09-2025** at **10-30** A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar of Chits)
Hearing Date: 26-09-2025
N.V. Satyanarayana,
Advocate
Eluru

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT :: ELURU
A.A.C.F. No. 99/2021
KAPIL CHITS (KOSTA) PVT. LTD.
Represented by its Legal Officer, E. Naga Raju, Eluru, West Godavari District. ...Disputant
AND
Somisetty Anjali & Others ...Opponents

Notice to Opponents 1 & 2 1. Somisetty Anjali, W/o. Koteswara Rao, R/o. D. No. 5-32, M.R.C. Colony, Satrampadu, Eluru, West Godavari District. **(Opponent No. 1)**
2. Medidi Ajit Kumar, S/o. Rajendra Rao, R/o. Maruthi Nagar, Chintalapudi, West Godavari District. **(Opponent No. 2)**

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to both of you and posted the case to 26-09-2025 for your appearance. So both of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru on **26-09-2025** at **10-30** A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar of Chits)
Hearing Date: 26-09-2025
N.V. Satyanarayana,
Advocate
Eluru

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT :: ELURU
A.A.C.F. No. 70/2024
KAPIL CHITS (KOSTA) PVT. LTD.
Represented by its Legal Officer, E. Naga Raju, Eluru, West Godavari District. ...Disputant
AND
Muggala Vara Prasad Babu & Others ...Opponents

Notice to Opponents 2 & 3
1. Uba Ramesh, S/o. Subba Rao, R/o. D. No. 5-33-5, Kanuru Post, Peravali Mandal, West Godavari District. **(Opponent No. 2)**
2. Ginni Durga Prasad, S/o. Krishna, R/o. D. No. 15-16-25, 5th ward, Undrajavaram Road, Tanuku, West Godavari District. **(Opponent No. 3)**

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to both of you and posted the case to 26-09-2025 for your appearance. So both of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru on 26-09-2025 at10-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar of Chits)
Hearing Date: 26-09-2025
N.V. Satyanarayana,
Advocate
Eluru

IN THE COURT OF 1st ADDITIONAL DISTRICT JUDGE ELURU
E.P.No.95/2024 in O.S.No.3/2016
Between:
Alla Venkata Narasimha Rao **...Decree-Holder**
And
Prasadapu Venkateswara Rao
And others **...Judgement-Debtors**

NOTICE

JDR No.1:
Prasadapu Venkateswara Rao,
Son of Nagabhushanam, D.No. 5-21,
Madepalli Village, Jalipudi Post,
Eluru Mandal.

Whereas the Decree-Holder filed E.P. for sale of E.P. schedule property for recovery of the decree debt in O.S.No.3/2016. The Honourable court order notice under order 21 Rule 66 C.P.C. to Judgement-debtor No.1.

Whereas as the notice addressed to the Judgement-debtor No.1 in the above E.P. not be served as last known address and the notice could not be served;

Whereas the Honorable court ordered notice to Judgement-debtor No.1 in the above E.P. by substituted service by way of publication;

You, are hereby called upon to appear in person or through Advocate before this Honourable court Eluru on 19-09-2025 at 10-30 A.M and state your objections if any. Lest the Execution petition will be decided ex-parte.

(As per court orders)
DEVULAPALLI SREE RAM
DEVULAPALLI KRISHNA SASTRY
Eluru Advocates
Date: 16-09-2025 Eluru

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT :: ELURU
A.A.C.F. No.13/2025
KAPIL CHITS (KOSTA) PVT. LTD.
Represented by its Legal Officer, E. Naga Raju, Tadepalligudem, West Godavari District. ...Disputant
AND
Gadireddy Sridhar & Others ...Opponents

Notice to Opponents 1 to 4
1. Gadireddy Sridhar, S/o. Radha Krishna Murthy, R/o. H. No: 14-32-1/4, Ambadkar Nagar, Tadepalligudem, West Godavari District. **(Opponent No. 1)**
2. Jalluri Venkateswara Rao, S/o. Nageswara Rao, R/o. D. No. 12-1-7/4, Kobbari Thota Tadepalligudem, West Godavari District. (Opponent No. 2) 3. Yalla Appala Naidu, S/o. Bangaru Naidu, R/o. D. No. 24A-1-13/A, Near Ashok Nagar, Eluru, Eluru District. **(Opponent No. 3)**
4. Vadakattu Venkata Satya Naga Sambayya, S/o. Mohan Rao, R/o. D. No. 3-6-13, T. Nagar, Rajahmundry, East Godavari District. **(Opponent No. 4)**

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 26-09-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru on **26-09-2025** at **10-30** A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar of Chits)
Hearing Date: 26-09-2025
N.V. Satyanarayana,
Advocate
Eluru

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT :: ELURU
A.A.C.F. No. 71/2024
KAPIL CHITS (KOSTA) PVT. LTD.
Represented by its Legal Officer, E. Naga Raju, Eluru, West Godavari District. ...Disputant
AND
Vennamaneni Ravi & Others ...Opponents

Notice to Opponents 2 to 4
1. Pulapaka Ravindra, S/o. Moses, R/o. D .No. 16B-7-71, C/o. Subba Rao, Hanuman Nagar, Venkatapuram Panchayathi, Eluru, Eluru District. **(Opponent No. 2)**
2. Korra Raja, S/o. Lakshmudu, R/o. D. No: L.I.G-17, Housing Board Colony, Vatluru, Eluru District. **(Opponent No. 3)**
3. Gorrela Srininvasa Rao, S/o. Appa Rao, R/o. D. No: G-14/13, Housing Board Colony, SC Railway, Vatluru, Eluru District **(Opponent No. 4)**

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 26-09-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honoura ble Deputy Registrar of Chits, District Registrar Office, Eluru on **26-09-2025** at **10-30** A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar of Chits)
Hearing Date: 26-09-2025
N.V. Satyanarayana,
Advocate
Eluru

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT :: ELURU
A.A.C.F. No. 67/2024
KAPIL CHITS (KOSTA) PVT. LTD.
Represented by its Legal Officer, E. Naga Raju, Eluru, West Godavari District. ...Disputant
AND
Vijjarathi Nagamani & Others ...Opponents

Notice to Opponents 1 to 5
1. Vijjarathi Nagamani, W/o. Vijjarathi Suri Babu, R/o. D. No. 24C-6/10-19, Pamuladibba, Near Balayogi Bridge, R.R. Peta, Eluru, Eluru District. **(Opponent No. 1)**
2. Vijjarathi Suri Babu, S/o. Chinna Appa Rao, R/o. D. No. 24C-6/10-19, Pamuladibba, Near Balayogi Bridge, R.R. Peta, Eluru, Eluru District. **(Opponent No. 2)**
3. Dhanukonda Appa Rao, S/o. Narasimha Murthy, R/o. D. No. 20B - 6-115, Kankanalavari Street, Word No. 15, Kothapeta, Eluru, Eluru District. **(Opponent No. 3)**
4. Pilla Jagruthi, W/o. Majji Srinivasa Rao, R/o. D. No. 103, Manikanta Towers, Eluru, Eluru District. **(Opponent No. 4)**
5. Pilla Venkata Durga Prasad, S/o. Appa Rao, R/o. D. No. 24C-6-10/19, Pamuladibba, Near Balayogi Bridge, R.R. Peta, Eluru, Eluru District. **(Opponent No. 5)**

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 26-09-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru on **26-09- 2025** at **10-30** A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar of Chits)
Hearing Date: 26-09-2025
N.V. SATYANARAYANA,
Advocate
Eluru

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT :: ELURU
A.A.C.F. No. 09/2025
KAPIL CHITS (KOSTA) PVT. LTD.
Represented by its Legal Officer, E. Naga Raju, Eluru, West Godavari District. ...Disputant
AND
Bandi Venkateswara Rao & Others ...Opponents

Notice to Opponents 1 to 5
1. Bandi Venkateswara Rao, S/o. Mastan, R/o. D. No. 12-5-12, Bavisettyvaripeta, Eluru, Eluru District. **(Opponent No. 1)**
2. Garnipudi Ratna Prabhakar, S/o. James, R/o. D. No. 3-104, Dwaraka Nagar Tangellamudi, Eluru, Eluru District **(Opponent No. 2)**
3. Penmetsa Sri Venkata Satya Siva Naga Raju, S/o. Narasimha Raju, R/o. Flat No.102, Sai Balaji Estate, Sathavahana Nagar, Eluru, Eluru District. **(Opponent No. 3)**
4. Mohammed Rehman, S/o. Ibrahim, R/o. D. No. 7B-6-33, Eastran Streat Eluru. Eluru District. **(Opponent No. 4)**
5. Mohammed Mujibur Rehman, S/o. Mastan Shariff, R/o. D. No. 1-28-1-120, 2nd Street, Santhi Nagar, Eluru. Eluru District. **(Opponent No. 5)**

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 26-09-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru on **26-09-2025** at **10-30** A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar of Chits)
Hearing Date: 26-09-2025
N.V. Satyanarayana,
Advocate
Eluru